



అందోల్ : అందోల్‌లోని పలువార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చంటి పద్మావతి



మునిపల్లి : లింగంపల్లి ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



మునిపల్లి : బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వారికి కండువా కప్పుతున్న అందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

# కేసీఆర్‌కే పట్టం కట్టనున్న ప్రజలు

- మాజీ డిప్యూటి సీఎంపై ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఫైర్
- ముమ్మరంగా ఇంటింటి ప్రచారం
- దొంగ జపాన్ని నమ్మితే బూడిదే మిగులుతుంది
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మునిపల్లి, నవంబర్ 22 : అందోల్ నియోజకవర్గాన్ని పట్టి పిడిస్తున్న శని 2023తో విరగడైపోతుందని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మునిపల్లితో పాటు మండలంలోని పెద్దలోడి, లింగంపల్లి, కంకోల్, బొడపల్లి, తక్కడపల్లి, ఖమ్మంపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గానికి గత 60ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ శనిలా దపరించిందన్నారు. 2023తో ఎన్నికల్లో బీఆర్‌ఎస్ భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ ఖతం అవుతుందన్నారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మండలంలో పర్యటించిన సందర్భంగా పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు.

**కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంట్ కట్**

నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కరెంట్ కట్ అవ్వడం ఖాయమని ఎమ్మెల్యే అన్నారు. కంకోల్ గ్రామంలో విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బాలయ్య, జైపాల్‌రెడ్డి, సాయికుమార్, ఎంపీపీ శైలజాశివశంకర్, జడ్పీటీసీ మీనాక్షిసాయికుమార్, సర్పంచుల, ఎంపీటీసీలు ఉన్నారు.

**కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్ భారీగా చేరికలు**

కల్హేర్/కంగ్టి, నవంబర్ 22: కాంగ్రెస్ నాయకులు మోసపూరితమైన ఆరు హామీలను నమ్మితే చివరికి బూడిదే మిగులుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి అన్నారు. ఎన్నికల్లో కల్హేర్ మండలం జడ్పీటీసీగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటి చేసిన హన్మంత్ రెడ్డి తన అనుచరులతో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.

**బీఆర్‌ఎస్ హయాంలోనే కంగ్టి అభివృద్ధి**

బీఆర్‌ఎస్ హయాంలోనే కంగ్టి అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందని మరొక్కసారి అవకాశం వస్తే మరింత అభివృద్ధి చేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి కంగ్టి, భీంరా, తడ్కల్ మాజీ ఎమ్మెల్యే విజయ్‌పాల్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాలించిన కాంగ్రెస్ నాయకులు కంగ్టిని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.

**వారం రోజులు కష్టపడితే విజయం మనదే**

అందోల్, నవంబర్ 22: ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో స్థానిక అభ్యర్థి క్రాంతికిరణ్ భారీ మెజార్టీతో గెలిపించాలని మరో వారం రోజులు కష్టపడితే విజయం మనదేనని ఎమ్మెల్యే సతీమణి చంటి పద్మావతి అన్నారు. బుధవారం అందోల్‌లోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్థానికులతో కలిసి ఇంటిటికీ తిరుగుతూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు.

**సుల్తానాబాద్‌లో ఎమ్మెల్యే కూతురు శ్రేయారెడ్డి ప్రచారం**

సిర్గాపూర్, నవంబర్ 22 : మండలంలోని సుల్తానాబాద్ గ్రామంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కూతురు శ్రేయారెడ్డి, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ముమ్మరంగా ప్రచారం చేశారు. గడప గడపకూ తిరుగుతూ పార్టీ మ్యానిఫెస్టో, ఎమ్మెల్యే ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. గ్రామానికి చెందిన పీఏసీఎస్ డైరెక్టర్ దివ్యాంగుడు సురేందర్‌గౌడ్‌ను ఆమె ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఇంటింటి ప్రచారం చేశారు.



కంగ్టి : ర్యాలీగా గ్రామంలోకి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న కార్యకర్తలు, నాయకులు



సిర్గాపూర్ : దివ్యాంగుడిని సన్మానించి పలకరిస్తున్న శ్రేయారెడ్డి



సిర్గాపూర్ : సుల్తానాబాద్‌లో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ, ఎమ్మెల్యే కూతురు శ్రేయారెడ్డి, అరుణ్‌రాజ్

## కాంగ్రెస్,బీజేపీల మాయమాటలు నమ్మొద్దు

రాయికోడ్, నవంబర్ 22: తెలంగాణ ప్రభుత్వం 2,02,735 ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసిందని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాజీంపటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం 1,60,083 యువకులను ప్రభుత్వ ఉద్యోగులగా నియమించిందన్నారు. మిగులు 42,652 ఉద్యోగాలు వివిధ దశలో ఉన్నాయన్నారు. అవి కూడా ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే భర్తీ చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ వారి కృషితో రాష్ట్రానికి జాతీయ అంతర్జాయస్థాయిలో గుర్తింపు వచ్చిందిని పేర్కొన్నారు. అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులు కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మొద్దన్నారు. కార్యక్రమంలో మండల యువజన నాయకులు అంజి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రభు, రాజిరెడ్డి, శివాజీరావు, రమేశ్, వీరారెడ్డి, సిద్ధన్న ఉన్నారు.



రాయికోడ్ : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాజీంపటేల్

## కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక

హత్నూర, నవంబర్ 22: హత్నూర మండలం సికింద్లాపూర్ తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. బీఆర్‌ఎస్‌లో ప్రతిఒక్కరికీ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, వీరేందర్ పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ అభ్యర్థి కోడళ్ల ఇంటింటి ప్రచారం**

బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి కోడళ్లు రుత్వికారెడ్డి, కీర్తిరెడ్డిలు రాష్ట్ర లేబర్‌వెల్ఫేర్‌బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పలు గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి కృషి చేస్తుందని ప్రజల కోసం పని చేసే పార్టీకి పట్టం కట్టాలని కోరారు.



హత్నూర : ఎమ్మెల్యే అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



హత్నూర : బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి కోడలు రుత్వికారెడ్డి

## అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్‌ను బలపర్చాలి

నారాయణఖేడ్, నవంబర్ 22: నారాయణఖేడ్ నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్‌ను బలపర్చాల్సిన అవసరం ఉందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం నారాయణఖేడ్ పట్టణంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులు అభిషేక్ శేట్కర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో కోట్లాది రూపాయలు వెచ్చించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా నారాయణఖేడ్ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు దశలవారీగా రూ. 100కోట్ల నిధులు వెచ్చించి పనులు చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అధ్వాన్నంగా ఉన్న నారాయణఖేడ్ పట్టణాన్ని వేగవంతంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మున్సిపాలిటీగా మార్చిందన్నారు. ప్రజల సౌలభ్యం కోసం స్థానికంగా ఆర్డీవో, డీఎస్పీ కార్యాలయాలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ ఇదే తరహా అభివృద్ధి కొనసాగాలంటే మూడోసారి నారాయణఖేడ్‌లో బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేయడంతో పాటు సీఎం కేసీఆర్‌కు పట్టం కట్టాలని కోరారు. బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ ముఖ్య నాయకులు ప్రవీణ్ స్వామి, విజయ్ శెట్కార్, సోమ సిద్దు, రవి, గోవర్ధన్ సహా 25మంది, కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరారు. చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నగేశ్, మాజీ సర్పంచ్ ఎంఏ. నజీబ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురామ్, నాయకులు రవీందర్‌నాయక్, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ ఎంఏ.బాసిత్, నాయకులు పాల్గొన్నారు.